
# శ్యామల



రచన :

శ్రీ. డి. వెంకటేశ్వర్లు

[ముదివగ్గు యువతి జీవితాన్ని నాశనంచేసినా, ఆమెపై తనకున్న భర్తృత్వ హక్కును కనబరుస్తూ "నేను చనిపోయాక నీతిగా ఉండు" అంటూ బోధచేసి కళ్లుమూసేవారికే ఈ కథ అంకితం]

మళ్ళా పెళ్లవుతుందో లేదోనని తాతకు బెంగ పట్టుకొంటుంది. పెళ్ళాడుతావాని, అడిగితేకాని మాపిల్లను యిస్తా చేసోక్కమనే వాళ్ళు లేనేలేరు పోనీ, సహాయం చేస్తారే అనుకోండి; వాళ్ళ మేలు మరవడు! ఆయువు మూడి ముక్కు పచ్చలారని ముగ్గురూ చనిపోయారో. లేక 'తాత'దే నష్ట జాతకమో సరీగ్గా తెలియ రావటంలే! పోనీ. జుట్టు నెరసిన నాకు, యిహ పెళ్ళెందుకనీ అనుకోడు. ప్రతి రోజూ పెళ్లిధ్యాసే !

ఇదుగో రేపు యివ్వాళ్ళ !అంటూ త్రిప్పుతూన్న గోపాలం యీనాడన్నా తప్పక తనింటికి వస్తాడనుకొని. మూడు కాళ్ళనీ, యీవాళ్ళ కదల్ప కుండానే తనకు ఎవరెవరు బాసలు యివ్వాలో వాళ్ళందరినీ పాలేరుచేత పిలిపించి నానా తిట్లూతిట్టాడు.

మరే' మీనాన్న నిన్నొక ముసిలాయనకిచ్చి పెళ్ళి చేస్తాడటగా !అదేవిటీ, ముసిలాడు చిన్నపిల్లనెందుకూ పెళ్ళి చేసుకోవటం ? భలే !నువ్వూచేసుకోన బోయి ! నువ్వు పెళ్ళిచేసుకుంటే, మనిద్దరం ఆడుకునేందుకు వీల్లేదు !అంటూ పిచ్చికగూళ్లు కడుతున్నాడు - మధు.

'ఊ!! చెపుతానే'అంటూ మధు కడుతూవున్న పిచ్చిక గూళ్ళను చూస్తూ, ఆతడి ఇసుక మధునెత్తిన తన నెత్తినా, పోస్తోంది శ్యామల చిన్నారి చేతుల్తో

ఒసే, శ్యామలా !నీ మొగుడు నిన్ను చూసేందుకు వచ్చాడే వెళ్లు. ఇంకా ఇక్కడనే వున్నావ్? మీ నాన్న వస్తున్నాడు !అంది ఒకావిడ.

చూశావా మధు !నాకప్పుడే పెళ్ళి చేస్తారేమిటీ ? అసలు మనిద్దరికి, పెళ్ళి చేస్తారుగాని అంది.

'కాదోయ్ !నిజంగా' నిన్ను ముసిలాయనకు యిచ్చి పెళ్ళి 'అంటూ' కొద్ది దూరంలో వున్న శ్యామల తండ్రిని చూచి, అరుగో, మీ నాన్న వస్తున్నాడు అంటూ పారిపోయాడు.

సాయంకాలం శ్యామల కొరకు వచ్చాడు. ఆడుకొంటూ, చెప్పింది: 'మరే, నాకు పెళ్ళి చేస్తానన్నారుగా, మా అమ్మావాళ్ళు !అంది, వుబలాటపడ్తూ

'మాకు బోలెడన్ని నగలూ' 'చీరెలూ' రవికలూయిస్తారు. అనికూడా అంది.

మంగళ వాద్యాల మధ్య శ్యామల పసి కంఠానికి మంగళసూత్రం కట్టబడింది. ప్రక్కింటి సూర్రులు మేక పిల్ల మెడనరకి, ఆరక్తం దాని బాధ కళ్ళారచూస్తున్నారు.

అమ్మా, మొన్న రాధకు పెళ్ళయితే, ఆమె మొగుడు, చిన్నాతనే, మరి యీతాతకు యిచ్చారేనే. మన శ్యామలను కిమధు అడిగాడు 'ఆయ్' అంది,తల్లి - కోపంతో

మధు పెద్దగా చదివాడు, శ్యామల ఉత్తరాలు రాయగలిగే చదువు చదివింది. తరువాత ఆమె కాపరానికి వెళ్ళిపోయింది.

చూణ్ణాయినా, నావుగాని పట్టణం వెళ్ళినప్పుడు ఒక సహాయం చేయాలి ఇదిగో యీనాలుగు రూపాయలు మాశ్యామలకు ఇచ్చి యీ రూపాయలతో మిఠాయి కొని యివ్వు అని డబ్బు ఇచ్చింది.

అల్లుడు గాని వుంటే అమ్మాయిని పండగకు తీసికు వెళ్దామని అనుకొంటున్నారని చెప్పి వుంచు. మధు సరేనని వెళ్ళిపోయాడు.

శ్యామలా !వారు లేరేమిటి ?

లేరు. ఇప్పుడే వస్తారు. అంది తనతల్లిదండ్రుల కులాసా అడిగింది. తరువాత ఇంట్లోపనులు చేసుకునేందుకు వెళ్ళింది.

"ఇదిగో, అణా పైసలతో సహా వడ్డీ యిస్తానన్నావు. నేమాత్రం వడ్డీలో ఒక దమ్మిడీ కూడా తగ్గించను మొత్తం అంతా ఇవ్వగలిగితే యివ్వు వస్తువు తీసుకుపో" అంటూ, గడప ఎక్కినవాడల్లా మళ్ళాదిగి వడ్డీకోసం వేధిస్తున్నాయన ,మధును చూసి ఆగిపోయాడు.

ఏం !కాకావాలి ? అని, అడిగాడు, బోసి నోటితో

'నాది, మీఅత్తవారివూరు. శ్యామల తల్లీ తండ్రీయీమిఠాయి పొట్లాంయిచ్చి యీనాలుగు రూపాయిలు యిమ్మన్నారు, అంతవరకూ, శ్యామల యీవలకు రానేలేదు.

చూశావుటోయ్ !ఇంకా, ఈ డబ్బెందుకూ. కట్టుకున్నవాడ్ని యీమాత్రం కానిడబ్బు నేనివ్వలేనేంటి ?

అయ్యో! ఎంతమాట! కన్నకడుపు. ఈ కాపీ వుంటే, తమరు సమయానికి యింట్లో వుండకపోయిన పూలో, బుక్కాయి, కొనుక్కుంటుంది.

రాఘవయ్యగారు తమకేమవుతారు ?

మామయ్య! అన్న మధు సమాధానంవిన్న ఆయన హృదయంలో అంతకు పూర్వం లేని కలత బయలు దేరింది. ఆమీదట మధుని ఏవిధమైన ప్రశ్న అడగలేదు.

సరే. నేను వెళ్ళి వస్తానండీ ! అంటూ మధు వెళ్ళాడు. ఆనాలుగు రూపాయలనూ శ్యామల భర్త చక్రవడ్డీకి ఒక హరిజనుడికి అప్పు యిచ్చాడు.

తర్వాత శ్యామల తల్లి దండ్రులకు లేఖ వ్రాసినది. మధును తరచు పంపొద్దనీ, తనకై పంపిననాల్గు రూపాయలు, తనభర్త కరుణా పూరిత హృదయంవల్ల చక్రవడ్డీ చొప్పున డబ్బు పెరుగుతూందని. మధు రెండు మూడుసార్లు పట్టణం వెళ్ళుతూ, శ్యామలకేమన్నా కబుర్లున్నాయేమో,కనుక్కునేందుకు వెళ్ళాడు! కాని, వాళ్ళేమీ చెప్పలేదు.మధుకు యీవిషయమై మనస్సులో అనుమానం పడినా పైకి మాత్రం బాగానే యున్నాడు.

తనచిన్ననాటి స్నేహాన్ని పురస్కరించుకొని మధు రెండుసార్లు శ్యామల యింటికి వెళ్లాడు. శ్యామలకూ, ఆమె భర్తకూ యిష్టంలేకపోవటం గమనించి యిక అటువైపు వెళ్ళనేలేదు.

శ్యామలను భర్త నానా హింసలూ పెడ్తున్నాడు, మధుకూ ఆమెకూ యెలాంటి సంబంధం వుందని ప్రశ్నించాడు. ఆమె జవాబు చెప్పదు ఒకనాడు శ్యామలను భర్త కొట్టాడు. అసలు మధు వాళ్లింటికి వచ్చిన దాదీ ఆమెకు వంటిమీద దెబ్బపడని దినంలేదు.

ఈ వయస్సులో ఆమెకొక్కటే కోరిక ఉండేది. తను - ఒకతల్లి కావాలని. కాని, గడప దా

టకుండా వుంటేనే, వారు నాపై అనుమానపడ్తున్నారు! ఇంక అకోరిక ఫలించిందా. కోపం మరింత యెక్కువై యిష్టం వచ్చినట్లు కొడతాడు – పశువును కొట్టినట్టు! కొంతమంది యువకుల్లోనూ, ఈగుణం వుంది. నిజానికి!

మధు! జీవించడం చాలా కష్టం నీవు నన్నెంతో గౌరవంగా చూస్తున్నావు, చిన్నతనంలో మనమే వుద్దేశ్యాలతో పెరిగామో యిప్పుడావుద్దేశాలు ఇద్దరిలోనూ లేవుగదా! నీవు నాలుగు సార్లు ఇక్కడికి రావడం చూచిన యీపాడు సంఘం మన్ని అపార్థం చేసుకుంది. మన పవిత్ర హృదయాలను చూసేందుకు కళ్లుంటేగా! నేనింతవరకూ, నాభర్తే నాదైవమనుకొంటున్నా, పవిత్రాత్ముడవయిన నిన్ను నలుగురు పెద్ద మనుష్యుల ముందరకూ పిల్చిందిటగా, ఈ సంఘము? కాని, చిన్ననాటి చెలిమని వదలలేక భాతృప్రేమతో చూస్తున్న నన్ను మావారు అనుమానించారు. ఇంకా హింసిస్తున్నారు. అందుకే చిక్కిపోయా! అంది మధు అడిగిన చిన్న ప్రశ్నకు సమాధానంగా!

శ్యామలా! నేటివరకూ మీఅమ్మవాళ్లు వెళ్లి రమ్మంటే, వచ్చేవాడిని. నేడు మాత్రం నేనే వచ్చాను – సదుద్దేశంతోనే. ఇంక రాను! వచ్చి నీభర్తచేత నిన్ను హింసింప దలచుకోను వెళ్లివస్తా... అంటూ మధు వెళ్లిపోయాడు.

పాలను కాచీయటం ఆలస్యమయింది. శ్యామను మండుటెండలో నిలబెట్టి నీవు ఇంట్లోకి వచ్చేందుక్కు వీలులేదు. అ అంతే! అ యెండలోనే వుండిపోవాలి అన్నాడు, ఈ మగడు పెట్టే బాధల్తోనూ, భర్త అనారోగ్యంవల్లనూ, ప్రతి రోజూ ఒక గండంలావుంది. అనారోగ్యం వల్ల అయ్నూ, బాధలు సహించలేక శ్యామలా చిక్కి శల్యాలవుతున్నారు!

తనుకాలు తీసి కాలు వేయలేకపోయినా, పెళ్లిళ్లు మూడూ నాలుగు సార్లు చేసుకుంటాడు, అయ్యువుమూడి చచ్చే పరిస్థితులొచ్చేటప్పటికి ఎందుకుచేసుకున్నానోగావి ఈ పెళ్లి నాచావు కొచ్చిందనో లేక మహా మారివి! నన్ను చంపేందుకే నాపెళ్లాంగా పుట్టావు! అనో, అంటాడు ఎప్పుడూ శ్యామలను గూర్చి ఆమె తనయింటో ప్రవేశించిన వద్ద నుండి ఏవీ నష్టాలు-అంటే రావలసిన వడ్డీలు అసలు రాకుండా వున్నవి! కల్గాయో. ఇంతే విషయాలు!

“నే చనిపోయిం తరువాత యిది నీతిగా వుంటుందో, లేదో? నమ్మకమేలా? ఇప్పుడే వీథుల వంక చూస్తోంది అనుకునీ, భార్యను పిల్చి నేచనిపోయిన తర్వాత నీతిగావుండు; నలుగురుతో పాటు నడుచుకో “అంటూంటే, ఏంమాటలండీ, అవి?” అంది, కళ్లనీళ్లు తుడుచుకుంటూను.

ఒకనాడు, చచ్చేందుకు సిద్ధంగా వున్న యీయన్ని చూసేందుకు ఒకతను వస్తే ఒరే! దానికి శిరోముండనం తప్పక చేయించండి లేకపోతే మన్ని యీ సంఘాలలో గౌరవంగా చూణ్ణేయూడరు, అని తిండీ తిప్పలు సరిగా పెట్టక, కృశించేయండి అలాగే కృశించి చనిపోయాడు.

యధావిధిగ్గా కర్మలు జరిపారు. ఈనాడు శ్యామలని మధుచూస్తే జాలి వేస్తూ వుంటుంది ఎన్ని రోజులు యిలా యీపాడు సంఘాన్కి తల వొగ్గి ఈసంఘాన్ని మరమ్మతు చేయించే వారు లేరా? అనుకుంటూ అశృవులు రాలుస్తాడు.

ఆసమాధి వద్ద ప్రతిరోజూ దీపం వెలిగిస్తుంది శ్యామల ఎవరయినా తోటివారు తన్ను చూసి నవ్వితే అవును, మానవ సంఘంలో యిలాంటి అకృత్యాలకూ, తావిచ్చింది. మనమేగా! అనుకుంటుంది.

ఇలాగే కృశిస్తూ ఎన్ని జన్మాలకయినా యిలాంటి మానవులలో కుళ్లు మతాచారాలలో కాలు కదిల్చేందుకు వీల్లేకుండా మతసాంఘిక శృంఖలాల్తో మధింప దలచే యీ సంఘంలో మాత్రం జన్మస్థానము యీయకు భగవంతుడా; అంటూ మరణించింది.